క్లుప్తంగా

నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

చిన్నగూడూరు: నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందని ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లిలో ఆయన స్వగృహంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను శనివారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ మంగపతి రావు, చిన్నగూడూరు సర్పంచ్ కొమ్ము మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి కరె ధారాసింగ్, బీఆర్ఎస్ నాయకులు వల్లూరి చెన్నారెడ్డి, మన్నె చెన్నయ్య, శ్రీరాములు, లబ్ధిదారులు ఉన్నారు.

క్రీడామైదానం ఏర్పాటుకు ఎమ్మెల్యే హామీ

గార్ల: మండల కేంద్రమైన గార్ల పట్టణంలో క్రీడామైదానం ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు పార్టీ నాయకులు, క్రీడాకారులు వినతిపత్రం అందజేశారు. త్వరలో గార్ల పట్టణంలో క్రీడామైదానం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, సర్పంచ్‌లు ధరావత్ సక్రు, మోతీలాల్, గణేష్, రావూజీ పాల్గొన్నారు.

కంఠమహేశ్వరుడికి బోనాలు



నెల్లికుదురు: మండలంలోని చిన్ననాగారం గ్రామంలో గౌడ కులస్తుల కులదైవమైన కంఠమహేశ్వరస్వామికి గౌడ పెద్దలు బైరు రాజేష్, బైరు వెంకటయ్య, బైరు కొమురయ్య, బైరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బైరు శ్రీనివాస్, యాకన్న, వెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి



బయ్యారం: ఈనెల 25నుంచి సీపీఐ ఆధ్వర్యంలో బయ్యారం నుంచి నిర్వహించనున్న ప్రజాపోరుయాత్రను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథి పిలుపునిచ్చారు. శనివారం బయ్యారంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే పోరుయాత్రలో తెలంగాణ రాష్ట్ర విభజన హామీలు, పోడుభూముల పట్టాలు తదితర అంశాలపై పాలకులను ప్రశ్నిస్తామన్నారు. సమావేశంలో నాయకులు కె.శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్, వెంకన్న, పద్మ, రంగయ్య, నాగేశ్వరరావు, కళింగరెడ్డి, కృష్ణమూర్తి, లోకేష్ పాల్గొన్నారు.

కూలిన భారీ వృక్షం



గంగారం: మండలంలోని నర్సంపేట- ఇల్లంద ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి వీచిన గాలిదుమారం, వానకు భారీ వృక్షం కూలింది. దీంతో రహదారిపై రాకపోకలు తీవ్ర ఇబ్బందులు కలిగాయి.

అందమైన రాతతో.. మంచి మార్కులు

- పరీక్షల్లో చేతిరాత కీలకం
- పొందికైన అక్షరాలే ఆకట్టుకుంటాయి
- ఒత్తిడి, ఆందోళన వద్దంటున్న ఉపాధ్యాయులు

పెద్దవంగర: శిలలపై ఉలితో అక్షరాలు చెక్కే కాలమైనా.. నేటి కంప్యూటర్‌పై అక్షరాలు పేర్చే యుగమైనా.. అక్షరాలకు ప్రత్యేక స్థానం ఉంది. గ్రాఫాలజిస్టులు చేతిరాతను బట్టి వ్యక్తి గుణగణాలను అంచనా వేయవచ్చని పేర్కొంటారు. పరీక్షలో అదనంగా మార్కులు సాధించాలంటే చేతిరాత ఎంతో కీలకం. సమాధాన పత్రం మూల్యాంకన చేసేవారి మనసును హత్తుకునేలా చేతిరాత ఉండి జవాబులు బాగా ఉంటే విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించవచ్చు.

ఇంటర్ పరీక్షలు జరుగుతుండగా పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయి. (ఏప్రిల్ 3 తేదీ నుంచి ప్రారంభం) విద్యార్థుల ధ్యాసంతా చదువుపైనే ఉంది. చేతిరాతపై దృష్టి పెట్టేది కొద్దిమందే. పరీక్షలో సమాధానాలు ఉన్నది ఉన్నట్టు రాసినా.. చేతిరాత బాగా లేకపోతే పేపర్ మూల్యాంకన చేసే వ్యక్తికి అర్థం కాకపోతే మార్కులు తక్కువ పడే ప్రమాదం ఉంది. బాగుంటే జవాబు స్పష్టంగా అర్థం అయ్యి ఎక్కువ మార్కులు వేసేందుకు వీలుంటుంది. ఏడాదిపాటు చదివిన పాఠ్యాంశాలను రెండున్నర గంటల్లో సమాధాన పత్రంపై పెట్టాలి. పరీక్షల సమయంలో సహజంగా ఆందోళన ఉంటుంది. మొదటి ప్రశ్నకు అక్షరాలు చక్కగా రాసి తర్వాత వేగం పెచ్చుతుంటారు. దీంతో అక్షరాలు కుదిరించి రాయలేక పోతుంటారు. దీన్ని అధిగమించాలంటే ముందుగానే చేతిరాత సాధన చేస్తే పరీక్షల్లో ఇబ్బందులు ఉండవని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. మండలంలోని 240 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయనున్నారు.



చేతిరాతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయురాలు

Sunday Special

చేతి రాతకు ఎంతో ప్రాధాన్యం



పరీక్షలో అందమైన చేతిరాతతో సమాధానం రాస్తే అదనంగా మార్కులు పొందవచ్చు. శాస్త్ర సాంకేతిక పరంగా ఎంత ఎదిగినా చేతిరాతకు ప్రాధాన్యం ఉంది. సంబంధిత భాషలో పట్టు ఉంటే రాయడం తేలికవుతుంది. విద్యార్థులు చేతిరాతపై శ్రద్ధ తీసుకొని సాధన చేయాలి.

\- సునీతరాణి ఉపాధ్యాయురాలు, అవుతాపురం

దిన చర్యలో భాగమవ్వాలి



చేతిరాత దిన చర్యలో భాగమవ్వాలి. ఆ దిశగా శిశు క్లాస్ నుంచి ఉపాధ్యాయులు, ఇంటి వద్ద తల్లిదండ్రులు ప్రయత్నం మంచి ఫలితాలు వస్తాయి. నేటి పిల్లల్లో చేతిరాత నైపుణ్యం తగ్గుతోంది. అందమైన చేతిరాత కోసం మార్కెట్‌లో హ్యాండ్ రైటింగ్ వంటి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

\- పి.శిరీష, హెచ్ఎం, బొమ్మకల్లు

ఘనంగా మహిళా, శిశు మాసోత్సవాలు

పెద్దవంగర: చిరుధాన్యాలు మనం తీసుకొనే ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తి అందుతుందని జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ అన్నారు. మండల కేంద్రంతో పాటు బావోజీ తండాలో శనివారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత సమక్షంలో మానుకోట మహిళా శిశు మాసోత్సవాలు నిర్వహించారు. గంట్లకుంట్ల గ్రామంలో సర్పంచ్ చింతల భాస్కర్ మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు వెయింగ్ మిషన్లు అందజేశాడు. కార్యక్రమంలో సర్పంచ్ జమున, ఎంపీటీసీ ఈరెంటి అనురాధ, ఉప సర్పంచ్‌లు పురుషోత్తం, ముక్తార్ పాషా, ఉపాధ్యాయుడు ఐలయ్య, జీపీ కార్యదర్శి వెంకన్న, పరమేష్, అశోక్ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: మండలంలోని ఎడ్జెర్ల, వెంకంపాడు, చింతలగడ్డతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మహిళ, శిశు మాసోత్సవాలను శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు అనూషవెంకన్న, తప్పెట్ల ఉప్పమ్మవెంకన్న, పాక, ఎంపీటీసీ సత్యనారాయణరెడ్డి, హెచ్ఎం రవీందర్, ఉపసర్పంచ్ బాజీక్రిష్ణ పాల్గొన్నారు.

కురవి: మండలంలోని సూదనపల్లి గ్రామంలో కిసాన్ పరివార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా మహిళా శిశు మాసోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో కిసాన్ పరివార్ సంస్థ చైర్మన్ భూపాల్‌నాయక్, సొసైటీ ఫౌండర్ అచ్యుతరావు, జిల్లా ఏడబ్ల్యూట వరలక్ష్మీ, క్లస్టర్ ఇన్‌చార్జ్ డెబోరా, లక్ష్మీ, జ్యోతి, సతీష్ పాల్గొన్నారు.



పెద్దవంగర: అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ కవిత

చిరుధాన్యాల్లోనే పోష్టిక విలువలు

దంతాలపల్లి: చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వలన ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుధరాణి అన్నారు. శనివారం మండలంలోని బీరిశెట్టి గూడెం, పెద్దముప్పారం, రేపోని గ్రామాలో శిశు మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నెహ్రూ, నాగిరెడ్డి శైలజ, వైస్ఎంపీపీ పద్మ, ఎంపీటీసీ వెంకట రమణరెడ్డి, హెచ్ఎంలు మౌలాన, ప్రవీణ్‌రెడ్డి, జీపీ కార్యదర్శి రామస్వామి, హరి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

15 రోజుల్లో లక్ష్యం పూర్తి చేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న నర్మద

గార్ల: స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ పథకం ద్వారా 15 రోజుల్లో ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా జెడ్పీ డిప్యూటీ సీఈఓ నర్మద పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శనివారం మండలం లోని సత్యనారాయణపురం పంచాయతీలో ఎస్బీఎంజీ 3 రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో 126 గృహాల్లో ఇంటింటి సర్వే చేయగా, 114 ఇళ్లలో మరుగుదొడ్లు, 91 ఇళ్లలో ఇంకుడు గుంతలు ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఈ పంచాయతీని ఆదర్శంగా తీసుకొని మండలంలోని మిగతా 19 జీపీల్లో మరుగుదొడ్డి, ఇంకుడు గుంతల నిర్మాణం నూరుశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగా మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ఎస్బీఎం ద్వారా రూ.12,000 చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాందాస్, ఉపసర్పంచ్ శ్రీలత, ఎంపీడీఓ జి రవీందర్, ఎస్బీఎం జిల్లా కోఆర్డినేటర్లు శ్రావణ్, రవికుమార్, ఎంపీఓ రజిని, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలు ఏకకాలంలో మాఫీ చేస్తాం

- ములుగు ఎమ్మెల్యే సీతక్క

కొత్తగూడ: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల పంట రుణాలు ఏకకాలంలో మంజూరు చేస్తామని ములుగు ఎమ్మెల్యే సీతక్క హామీ ఇచ్చారు. కొత్తగూడ, కొత్తపల్లి, గాంధీనగర్, మైలారం గ్రామాల్లో నిర్వహించిన హాథ్ సే హాథ్ జోడో యాత్రలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పంట రుణాలు మాఫీ చేస్తామని, డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇల్లు లేని ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ విజయరూప్‌సింగ్, జెడ్పీటీసీ పుష్పలత, సర్పంచ్ మల్లెల రణధీర్, నాయకులు నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఈర్య, కమళ, శంకర్, వేణు, మొగిళి, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సీతక్క

చర్య తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్: గూడూరు తహసీల్దార్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ జిల్లా అటవీశాఖ కార్యాలయంలో పర్యవేక్షకులు జి.కృష్ణారావుకు ఎన్టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్ననాయక్ శనివారం వినతిపత్రం అందజేశారు. గూడూరు మండల పరిధిలో ఇటుక బట్టీలకు చెట్లు నరికి ఆ కలపను తెచ్చి ఇటుకలు కాలుస్తున్నారన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో టేకు చెట్లు, ఇతర చెట్లు నరికి అమ్మారని ఆరోపించారు. అన్ని విషయాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పరీక్ష సామగ్రి అందజేత

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థులకు తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్క(యుఎస్ఏ), స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వరదరాజులు, సర్పంచ్ యానాల గంగాధర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుగుణాకర్, భద్రు, రవికుమార్ పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని పాటిమీదితండాకు చెందిన వాంకుడోతు గోపీనాద్ అనే ఉపాధ్యాయుడు ఒక్కరి మారిన చాలు ఫౌండేషన్ ఏర్పాటు చేసి, సొంత ఖర్చులతో మచ్చర్ల, గూడూరు, అయోధ్యపురం జెడ్పీహెచ్ఎస్‌లలో చదువుతున్న పది విద్యార్థులందరికీ శనివారం సొంత ఖర్చులతో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్, రబ్బర్లు అందించాడు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

గూడూరు: సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో గురువారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో మండలంలోని ఎర్రకుంటతండా శివారు సురేష్‌నగర్‌కు చెందిన జాటోతు ప్రమీల (23) మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం పోస్టుమార్టం అనంతరం హైదరాబాద్ నుంచి మృతదేహం సురేష్‌నగర్‌కు తరలించారు. విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ప్రమీల కుటుంబాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. ఆమె తల్లిదండ్రులను పరమర్శించారు. అనంతరం క్రిస్టియన్ పద్ధతి ప్రకారం ప్రమీల అంత్యక్రియలు ముగించారు. అక్కడ నుంచి మండలంలోని మర్రిమిట్టలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరై, ప్రజలంతా చల్లంగా ఉండాలని గ్రామదేవతలను వేడుకున్నారు. కార్యక్రమంలో ఎర్రకుంటతండా సర్పంచ్ రాజశేఖర్, బొద్దుగొండ సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు, జెడ్పీ కోఆప్షన్ ఎండి.ఖాసీం పాల్గొన్నారు.

ప్రశాంత్ కుటుంబానికి..

కేసముద్రం: మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన అమరాజు ప్రశాంత్ అనే యువకుడు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈమేరకు శనివారం ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాధ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, మండలపార్టీ అధ్యక్షుడు ఎండి.నజీర్‌అహ్మద్, గణపారపు రమేష్ పాల్గొన్నారు.



గూడూరు: సంతాపం తెలుపుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మిర్చి కొనుగోళ్ల వివాదంపై చర్చ

కేసముద్రం: మిర్చి కొనుగోళ్లలో ఎలాంటి కమిషన్ లేకుండా, తూకంలో గ్రాములను లెక్కకట్టాలంటూ కేసముద్రం మార్కెట్‌లో వివాదం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈమేరకు శనివారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో డీడీఎం అజ్మీరా రాజు, డీఎంఓ వెంకట్‌రెడ్డి సమక్షంలో రైతు సంఘాలు, వ్యాపారుల మధ్య చర్చలు జరిపారు. ఇతర మార్కెట్‌లలో ఎలాగైతే మిర్చిని కొనుగోలు చేస్తున్నారో, అదే విధంగా పాతపద్ధతిలోనే తాము కొనుగోలు చేస్తామని వ్యాపారులు తెలిపారు. కాగా తూకంలో గ్రాముల లెక్కను కట్టించాలని రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. కాగా ఈనెల 23 నుండి మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు చేయనున్నట్లు స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ అమరలింగేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రాజా, సూపర్‌వైజర్ రాజేందర్, వ్యాపారులు పాల్గొన్నారు.

నమ్మకాన్ని నిలబెడతాం

దోర్నకల్: తనను మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, ఎంపీ మాలోత్ కవిత నమ్మకాన్ని నిలబెడతామని మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన కత్తెరసాల విద్యాసాగర్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో పాటు యువజన విభాగం నాయకులు డీఎస్ రవిచంద్రను మండల టీఆర్ఎస్ నాయకులతోపాటు కలిసిన విద్యాసాగర్ వారిని సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నున్నా రమణ, ఎంపీపీ దరంసోత్ బాలునాయక్, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి, వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నబోయిన ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



దోర్నకల్: ఎమ్మెల్యేను సన్మానిస్తున్న విద్యాసాగర్

రవిచంద్రను కలిసిన మార్కెట్ చైర్మన్

మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఎల్లంపేటలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్రను కత్తెరసాల విద్యాసాగర్ తన అనుచరులతో శనివారం మర్యాదపూర్వకంగా కలిశాడు.

సంక్షిప్త సమాచారం

పేపర్ లీకేజీ దోషులను శిక్షించాలి

గార్ల: టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోత్ సురేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పేపర్ లీకేజీకి ప్రభుత్వమే బాధ్యత వహించి అవినీతికి పాల్పడిన అధికారులను తొలగించాలన్నారు. బోర్డును ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు అనిల్‌నాయక్, పవన్ నాయక్, రమేష్‌నాయక్, శివనాయక్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

పెద్దవంగర: మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహ ఏర్పాటుకు తోడ్పాటు అందించాలని కోరగా తనవంతు సాయం అందిస్తానని తహసీల్దార్ రమేష్‌బాబు హామీ ఇచ్చారు. ఈసందర్భంగా శనివారం ఆయనను కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యుడు బోగోజు భద్రయ్య చారి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు తంగెళ్లపల్లి మల్లికార్జున చారి, శంకర్ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

కురవి: మండలంలోని బలపాల గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు మండల అధ్యక్షుడు పేరం వీరస్వామి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ పరిశీలకుడు రాంచందర్‌రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

ధ్వజారోహణ పూజలు

మహబూబాబాద్ రూరల్: శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పంచమ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో శనివారం ప్రతేక పూజలు జరిగాయి. అర్చకులు స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజ, చక్ర, గరుడ పూజలు జరిపి, ధ్వజారోహణ నిర్వహించారు.

రైతులకు ఎరువులు అందించడమే లక్ష్యం

గూడూరు: వచ్చే ఖరీఫ్ సీజన్‌లో మండలంలోని రైతులందరికీ అవసరమైన ఎరువులతో పాటు విత్తనాలను సకాలంలో అందించడమే పీఏసీఎస్ లక్ష్యమని చైర్మన్ చల్ల లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో శనివారం జరిగిన మహాజన సభలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు సంఘం నుంచి వచ్చిన రుణాలు పెద్ద మొత్తం అందాయన్నారు. జమ, ఖర్చు వివరాలను వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్‌లు నాయిని ధర్మారెడ్డి, నలమాస ఎల్లయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

శాంతి సహనంతో ఉండాలి

కురవి: ప్రతీ ఒక్కరు శాంతి, సహనంతో ఉండాలని పాస్టర్ విజయ్‌పీటర్ అన్నారు. శనివారం మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామంలో పాస్టర్ ప్రకాశ్‌బాబు ఆధ్వర్యంలో సహవాస సమావేశం జరిగింది. కార్యక్రమంలో పాస్టర్లు ఎల్.విజయ్‌కుమార్, బాలరాజు, వి.కృపానందం, బ్రదర్ జాన్‌వెస్లీ, రాకేష్‌పాల్, రత్నరాజు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయ భూమిపూజ



మహబూబాబాద్ రూరల్: మండలంలోని దామ్యాతండా గ్రామ పంచాయతీ పరిధిలో గల భోజ్యతండలో బొడ్రాయి, ఆంజనేయస్వామి వారి గుడి భూమిపూజ కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. బొడ్రాయి ప్రతిష్ఠకు రూ.51వేలు ఆర్థిక సహాయం ప్రకటించారు. సర్పంచ్ మీరాదామునాయక్, ఎంపీటీసీ భద్రిచంద్రు, వెంకన్ననాయక్ పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవ పూజలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని రెడ్యాల గ్రామంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, ఎన్నారై వెన్నం విజయకాంత్ రెడ్డి, గ్రామస్తుల సహకారంతో నిర్మించిన బంగారు మైసమ్మ తల్లి ఆలయ 3వ వార్షికోత్సవ పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్, బొడ్డుపల్లి ఉపేంద్రం, రజిత దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి జాతర

కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చివరి శనివారం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

డ్రమ్ సీడర్‌తో అధిక దిగుబడి

తొర్రూరు రూరల్: వరి పంట సాగును డ్రమ్ సీడర్ ద్వారా చేస్తే అధిక దిగుబడి సాధిస్తామని ఏడీఏ శోభన్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని చింతలపెల్లిలో వరి పంటను వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. ఏఓ కుమార్‌యాదవ్, ఏఈఓ భరత్‌చంద్ర, రవితేజ, రైతులు పాల్గొన్నారు.

ఆలస్యంగా కృష్ణా ఎక్స్‌ప్రెస్

కేసముద్రం: అదిలాబాద్ నుంచి తిరుపతికి డౌన్ లైన్‌లో వెళ్లే కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలు శనివారం మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్‌కు దాదాపు 5 గంటల ఆలస్యంగా వచ్చింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

21న సంత వేలంపాట

గూడూరు: మండల కేంద్రంలో ప్రతీ బుధవారం నిర్వహించే వారాంతపు సంత వేలం ఈనెల 21వ తేదీ మంగళవారం ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్రైం కార్నర్..

బైక్‌ను ఢీకొట్టిన ఆటో.. ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

నెల్లికుదురు: ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని రామన్నగూడెం పరిధిలోని ఆఖేరు వాగు బ్రిడ్జి ప్రాంతంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లికుదురు నుంచి తొర్రూరు వైపునకు ప్రయాణికులతో వెళ్తున్న ఆటో రామన్నగూడెం పరిధిలోని బ్రిడ్జి వద్దకు రాగానే ఆర్టీసీ బస్సు ఆటో ఓవర్ టేక్ చేస్తుండగా తొర్రూర్ నుంచి నెల్లికుదురు వైపు వస్తున్న బైక్‌ను ఒక్కసారిగా ఆటో ఢీకొట్టింది. మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన తమ్మడపెల్లి రాకేష్‌కు తీవ్ర గాయాలు కాగా ఆటోలో ప్రయాణిస్తున్న వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూరు గ్రామశివారు వెంకటేశ్వరపెల్లికి చెందిన సుధగాని రమేష్ (55)తో పాటు మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. వీరిని 108 వాహనంలో తొర్రూర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా రమేష్ మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నీటి కుక్కల దాడిలో మత్స్యకారుడు మృతి

కేసముద్రం: నీటికుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన ఓ మత్స్యకారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన మండలంలోని అర్పనపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన గుండెబోయిన ఓంకార్(42) అనే మత్స్యకారుడు గత నెల ఫిబ్రవరి 7న వట్టివాగులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. వాగులో ఉన్న నీటికుక్కల గుంపు అతడిపై దాడికి పాల్పడ్డాయి. దీంతో తీవ్రంగా గాయపడిన అతడిని మానుకోటలోని ఓ ఆస్పత్రికి తరలించగా, గాయపడిన వ్యక్తి మెదడులో రక్తం గడ్డకట్టిందని వైద్యులు తెలిపారు. దీంతో అక్కడి నుండి వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అతడి పరిస్థితి మరింతగా విషమించడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య వరమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థినికి గాయాలు

మహబూబాబాద్ అర్బన్: రోడ్డు ప్రమాదంలో మానుకోట మున్సిపాలిటీ పరిధిలో ముత్యాలమ్మ గూడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినికి గాయాలు పాలైన సంఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలకు వెళ్తే మానుకుల జిల్లా మున్సిపాలిటీ పరిధి ముత్యాలమ్మ గూడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న బానోతు రాజేశ్వరి శుక్రవారం ఉదయం పాఠశాల నుంచి పెన్నులు కొనుక్కునేందుకు బయటకు వచ్చింది. రోడ్డు దాటుతుండగా అతివేగంతో ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో విద్యార్థినికి కాలుకు బలమైన దెబ్బ తగిలింది. వెంటనే స్థానికులు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందజేస్తున్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యమైన సంఘటనలో ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని రూరల్ ఎస్సై అరుణ్ కుమార్ శనివారం తెలిపారు.

కేసముద్రంలో వ్యక్తి..

కేసముద్రం: మండల కేంద్రానికి చెందిన చిదురాల నాగరాజు అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. ఈనెల 16న ఇంటి నుంచి బయటకు వెళ్లిన అతడు, తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల్లో, బంధువుల ఇళ్లల్లో వెతికినప్పటికి ఆచూకీ తెలియలేదు. ఈమేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతున్న యువతి మృతి

గంగారం: చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందిన సంఘటన మండలంలోని కృష్ణనగర్‌లో శనివారం చోటుచేసుకున్నట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మడగూడెం గ్రామంలోని కృష్ణనగర్‌లోని చుంచ లక్ష్మయ్య-లక్ష్మీ దంపతుల కుమార్తె శరణ్య (20) ఇంటర్ వరకు పూర్తి చేసి ఇంటివద్దనే ఉంటుంది. శరణ్య ప్రేమ విషయం ఇంట్లో తెలియడంతో తల్లిదండ్రులు మందిలించారు. క్షణికావేశానికి లోనై ఇంట్లో ఎవరులేని సమయంలో బుధవారం ఎలుకల మందు తాగింది. స్థానికులు ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

విద్యుదాఘాతంతో యువకుడికి గాయాలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని అయోధ్య గ్రామానికి చెందిన యాకయ్య కుమారుడు హెచ్చు సాయి విద్యుదాఘాతానికి గురై జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్ అతడిని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశాడు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

గార్ల: కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20న లక్షలాది మందితో చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమంను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. శనివారం గార్లలో జరిగిన ఏఐకేఎంఎస్ మండల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను ఉపసంహరించుకున్నామని ప్రకటించింది కాని అందులో ఏఒక్క వాగ్దానాన్ని కూడా నేటికీ నెరవేర్చలేదని ఆరోపించారు. నల్లా చట్టాలను నిరసిస్తూ ఈనెల 20న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద లక్షల మందితో జరిగే ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సదస్సులో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ మనోహర్, వీరభద్రం, మంగయ్య, సీహెచ్ గణేష్, సక్రు, చిన్న, మంగీలాల్, జగన్, రాందాస్, కిషన్, వెంకటేశ్వర్లు, సోమయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కురవి: గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులు రూ.10లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ నూకల అనితవేణుగోపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ గీతానరేష్, ఎంపీటీసీ గణేష్, వార్డు సభ్యుడు శ్రీనివాస్, ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు, కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని 3వ వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులను శనివారం జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ బట్టు శ్రీనివాస్, వార్డుసభ్యుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గుంజపాడుగు రాజశేఖర్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు గుగులోతు వీరునాయక్, శివకుమార్, కన్నెయాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.